


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 16 డిసెంబర్ 2024 11 పేజీలు


# కుళ్ళిన కోడిగుడ్లు...
# బూజు పట్టిన కేకులు..

- రుచి కోసం రసాయనాలు కలిపి కస్టమర్లకు విక్రయం
- ధరల నిర్ణయం అంతా వారి ఇష్టం
- జగిత్యాలలో బేకరీలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ





2లో

**సూర్య జగిత్యాల**

జగిత్యాలలో పలు బేకరీలలో కేకుల తయారీ కోసం వినియోగించే వస్తువులను చూస్తే ఒళ్ళు జలదరిస్తుందని ఇటీవల ఓ బేకరీ మేకింగ్ పాయింట్ పై మున్సిపల్ అధికారులు చేసిన దాడులతో స్పష్టమైంది. కుళ్ళిన కోడి గుడ్లు, బూజు పట్టిన కేకులను అధికారులు స్వాధీనం చేసుకుని చెత్త సేకరించే ట్రాక్టర్‌లో వేసి బేకరీ యజమానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయితే జగిత్యాలలోని బేకరీలలో చాలా వరకు అపరిశుభ్ర వాతావరణంలోనే తిను బండారాలు తయారు చేస్తారని విమర్శలు వినిపిస్తున్నాయి. కుళ్ళిన కోడి గుడ్లు, ఇతర ముడి సరుకులతో కేకులు తయారు చేసి వాటికి ఆకర్షనీయమైన రంగులు అద్ది తమకు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి
# రేసులో లేను

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాకు పార్టీ నాయకత్వం పెద్ద బాధ్యతలు అప్పగించింది. ఆ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించేందుకు ప్రయత్నిస్తున్నా అని అన్నారు. నాకు పార్టీ పగ్గాలు అప్పగిస్తారనేది ఊహాగానాలే.. కొన్ని శక్తులు ఇలాంటి ప్రచారం చేసి నాకు, పార్టీకి నష్టం కలిగించేలా కుట్రలు చేస్తున్నాయి అని అన్నారు. పార్టీ అధ్యక్ష పదవి నియామకంపై హైకమాండ్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీజేపీలో సమిష్టి నిర్ణయం తీసుకున్నాకే అధ్యక్ష పదవిపై ప్రకటన చేస్తారు. హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలి. ఈ విషయంలో మీడియా సహకరించాలని కోరారు.

## గ్రామ గ్రామాన ఉద్యమ
# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్సీ భూమిపూజ

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూనుకున్నారు. ఆదివారం నాడు భారీ ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి భూమి పూజ నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్సీ కవిత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ కార్యకర్తలు గజమాలతో (మిగతా 2లో)





# దత్తాత్రేయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

- బ్రిడ్జి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆలయంలో మంత్రి పొన్నం దంపతుల ప్రత్యేక పూజలు

**సూర్య బోయినిపల్లి..**

మండలం వరదవెల్లి లో మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ లో ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తామని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం (మిగతా 2లో)



## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ
# గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కరీంనగర్ జిల్లా లో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



# కుళ్ళిన కోడి గుడ్లు....బూజు పట్టిన కేకులు...!

**సూర్య జగిత్యాల**

**అనుమతులు అంతంతమాత్రమే**

జగిత్యాలలో కొన్ని బేకరీల మేకింగ్ పాయింట్ల అనుమతులు అంతంత మాత్రంగానే ఉంటాయని ఆరోపణలు ఉన్నాయి. ఇండస్ట్రీ లైసెన్సు, ఫైర్ సేఫ్టీ, ప్యాకింగ్ లైసెన్సు, లేబర్ కు పిఎఫ్, ఇన్సూరెన్స్ వంటివి లేకుండా కేకులు తయారు చేస్తుంటారని, తమపై ఫిర్యాదులు వెళ్లినా చర్యలు ఉండకుండా అధికారులను "మేనేజ్" చేస్తుంటారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రత్యేక పండగల రోజుల్లో తూకంలోనూ మోసమే**

క్రిస్మస్ వేడుకలు, డిసెంబర్ 31 సంబరాలకు వినియోగించే కేకులను అమ్మడం కోసం కొన్ని బేకరీలు పోటీ పడి ఆఫర్లు ఇస్తుంటాయి. కిలో కేకు కొంటే ఒక కూల్ డ్రింక్ ఫ్రీ, కొన్ని కేకులకు బిర్యానీ ఫ్రీ అంటూ వినియోగదారులను ఆకర్షిస్తుంటారు. అయితే కిలో బరువు గల కేకులో 750 గ్రాములు మాత్రమే కేకు, మిగతా అంతా బరువైన ప్యాకింగ్ అట్టలతో కిలో కేకు అని అంటగడుతుంటారని స్థానికంగా ప్రచారం జరుగుతుంది.

**"బ్రాండ్" పేరుతో అధిక ధరలకు విక్రయం**

జగిత్యాలలో మూడు దశాబ్దాల చరిత్ర గల ఓ బేకరీ తమ "బ్రాండ్" పేరుతో ఇష్టా రాజ్యంగా వినియోగదారులను దోచుకుంటున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. కస్టమర్ ఒక సారి వెళ్లి కొనుగోలు చేసిన ధర మరోసారి వెళితే ఉండదని పలువురు కస్టమర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రసార మాధ్యమాల్లో ఈ "బ్రాండ్" బేకరీలో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రచారం చేస్తే వారిపై లేనిపోని కేసులు పెట్టి తమ పంతం నెగ్గించుకోవడం కోసం బేకరీ యాజమాన్యం అవసరమైతే ఎంత "ఖర్చు" అయినా వెనుకాడరని ప్రచారం జరుగుతుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**ఫిర్యాదు చేస్తేనే చర్యలు**

జగిత్యాలలో హెూటల్లు, బేకరీలలో తయారు చేసిన తిను బండారాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, లేదా వాటిని తినడం వల్ల ఆరోగ్యం దెబ్బతిన్నదని అధికారులకు ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటున్నారు కాని వారి తనిఖీలు మాత్రం అంతంత మాత్రమే ఉంటున్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రజల ఫోన్ కు స్పందించే సందర్భాలు కూడా తక్కువే అని విమర్శలున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి జగిత్యాలలోని బేకరీలను పర్యవేక్షించి నాణ్యమైన తిను బండారాలు నిర్ణీత ధరలకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# దత్తాత్రేయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

ప్రభాకర్ అన్నారు. ఆదివారం శ్రీ దత్తాత్రేయ స్వామి 44 వ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు ఆలయానికి రాగ మంత్రికి పొన్నంకు గౌరవ వందనం చేసారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే మేడిపల్లి బోట్ లో దత్తాత్రేయాలానికి చేరుకోగా వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .ఈ సందర్భంగా మంత్రి పొన్నం దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆలయం మిడ్ మానేర్ నీళ్లల్లో ఉండటంతో ఆలయానికి వెళ్లేందుకు ఒక బ్రిడ్జి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతానికి ప్రత్యేక బోట్లను ఏర్పాటు చేసి భక్తులను ఆలయానికి తరలిస్తున్నామని అన్నారు. బోట్లకు కూడా ఇబ్బంది కావద్దని వచ్చే ఎండాకాలం లో నీళ్లు తగ్గిన తర్వాత రోడ్డు వెంట ఉన్న చెట్లను, రాళ్లను, స్థంబాలను తొలగిస్తామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేవరకు వచ్చే ఎడాది బోట్ల సంఖ్యను పెంచి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అలాగే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పూజలు చేశారు. ఆలయానికి బోటులో వెళ్లేందుకు భక్తులు భారీ ఎత్తున తరలి వచ్చారు. దీంతో బోటు వద్ద గందరగోళం చోటు చేసుకుంది. కాగా భక్తులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆలయ నిర్వాహకులకు మంత్రి సూచించారు. కాగా రెండో రోజు సత్య దత్త వ్రతాలు నిర్వహించగా అధిక సంఖ్యలో దంపతులు వ్రతం లో పాల్గొన్నారు. సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ రెడ్డి ,ఎంపీడీవో జయశీల, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లెష్ యాదవ్ ,మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు .

# ఘనంగా లక్ష్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతిష్టాత్మక లక్ష్ ప్రీమియర్ లీగ్ (LPL) ఈ రోజు అ వాయిస్ ఫర్ క్రికెట్ స్టేడియం, బొమ్మ కల్, కరీంనగర్ లో ఘనంగా ప్రారంభమైంది. మొత్తం 128 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే మ్యాచ్‌లు, అద్భుత ప్రతిభతో ఆకట్టుకోనుంది. ఈ కార్యక్రమాన్ని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ స్పాన్సర్ చేయడం, నిర్వహించడం జరిగింది. క్రీడలు, యువత అభివృద్ధిని ప్రోత్సహించడంలో ఆయన అందిస్తున్న మద్దతు ప్రశంసనీయం. టోర్నమెంట్ విజేతలకు







?1,00,000 నజరానా, రన్నరప్‌లకు ?50,000 నగదు బహుమతి ఇవ్వబడుతుంది. ఈ టోర్నమెంట్ ఆసక్తి ఉన్న క్రికెటర్లకు గొప్ప వేదికగా నిలుస్తోంది.ప్రారంభ కార్యక్రమంలో ముస్తాక్ అలీ, స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి, ఈ కార్యక్రమం స్పాన్సర్ పురుమల్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే అసెంబ్లీ ఇన్‌చార్జ్ డాక్టర్ ప్రదీప్ కుమార్,సయ్యద్ గులామ్ హుస్సేన్, అజహర్, దబీర్,వాసీం,LPL ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముస్తాక్ అలీ, క్రీడలను ప్రోత్సహించడం, స్థానిక ప్రతిభకు అవకాశాలు కల్పించడం తన లక్ష్యమని, అలాగే జట్టుగా పని చేయడం, ఐక్యతను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇతర ప్రముఖులు టోర్నమెంట్ స్థాయిని అభినందించి, అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.లక్ష్ ప్రీమియర్ లీగ్ యువ క్రికెటర్లకు వేదికగా, క్రీడాస్ఫూర్తి, స్నేహపూర్వకతను ప్రోత్సహిస్తుంది. 128 జట్లు టైటిల్ కోసం పోటీపడుతున్న ఈ టోర్నమెంట్, ఆటగాళ్లు మరియు ప్రేక్షకులకు చిరస్మరణీయమైన క్రికెట్ అనుభవాన్ని అందించనుంది.ఈ టోర్నమెంట్ 20 రోజులు కొనసాగుతుంది.

# మల్లారెడ్డి పల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, వీణవంక**




ఆదిత్య సేవా అభ్యుదయ ఆర్ఎంపి, పిఎంపి వీణవంక మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణవంక ఎస్ఐ తోట తిరుపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, ఆర్ఎంపి, పిఎంపి యూనియన్ అధ్యక్షులు కంకణాల శ్యాం సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్క అంజిబాబు గౌడ్, రాజేష్, గ్రామీణ వైద్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాగా ఈ శిబిరానికి సుమారుగా 250 మంది కి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

# గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం

(మొదటి పేజి తరువాయి)

ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్ లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని, ధైర్యాన్ని నింపిందని తెలియజేశారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని అన్నారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని చెప్పారు.అనంతరం ఇటీవల మృతి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చేని నగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపి రెడ్డి , దావా సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

పమేలా సత్పతి ఆదివారం ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాలతో బాటు ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో గల పరీక్షల కేంద్రాలను సందర్శించారు .ఉమెన్స్ డిగ్రీ కాలేజీ లో అంధత్వ అభ్యర్థి సహాయకురాలి సహాయంతో పరీక్ష రాస్తుండటాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు ( ఓ ఎం ఆర్) పత్రాలను జాగ్రత్త గా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తం గా ఉండాలి అని ఆదేశించారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ఉదయం జనరల్ స్టడీస్ కి జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం మంది 26978అభ్యర్థులకు గాను13273మంది హాజరు కాగా13705 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**- సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ది దారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల క్రితం సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని దాంట్లో భాగంగానే సిఎంఆర్ఎఫ్ సంభందించిన ఫైళ్లు ప్రభుత్వానికి పంపించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. లబ్ధిదారులకు తాము పంపించిన 40 రోజుల్లోనే చెక్కుల రావడం జరిగిందని ఈరోజు వారికి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చెక్కులను పంపిణీ చేస్తామన్నారు ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని చెప్పారు. చెక్కులు అందుకున్న వారు కొట్టె పోచయ్య, ఎన్.లక్ష్మి,ఉడుత కొమురయ్య,వి.ప్రకాష్ రావు,ఎం. రాజయ్య,జి.మధుసూధన్,జె.నర్సమ్మ, యాదగిరి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడి వెంకట్ రెడ్డి,షబానా మహమ్మద్,ఊరడి లత,మహాలక్ష్మి, అస్తపురం తిరుమల,షేహెన్న,మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రండి.. ముఖ్యమంత్రితో కల్పిస్తా..

## - దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు హైదరాబాదు వస్తే ముఖ్యమంత్రితో కల్పిస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన ముగించుకుని హైదరాబాద్ వెళుతున్న మంత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని తన వాహనం నుండి గమనించారు.వెంటనే పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి దీక్షా శిబిరానికి పంపించారు. అనంతరం దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులతో ఆయన సంభాషించారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించేందుకు ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర స్థాయి నాయకత్వం నలుగురైదుగురుతో కూడిన బృందం హైదరాబా



ద్ వస్తే ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయిస్తానని ఆయన వెల్లడించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న,ఆయన దీక్షను విరమించాలని ఉద్యోగులను కోరారు.

**- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు.రాష్ట్ర ఖజానాను బిఆర్ఎస్ ఖాళీ చేసి పోయిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు కృషి చేస్తుందని వెల్లడించారు. త్వరలోనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కారం అవుతాయని, ఉద్యోగులు ఆందోళన విరమించి ప్రభుత్వంతో చర్చలకు రావాలని పిలుపునిచ్చారు.దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారిలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప,సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జే టోని, జిల్లా సేవా అధ్యక్షులు మొర రాజు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు గోనే ఎల్లప్ప, పట్టణ ఉపాధ్యక్షులు అన్నల్దాసు భాను, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, హ్యూమన్ రైట్స్ నాయకులు గుగ్గిళ్ళ భరత్, పట్టణ నాయకులు గంభీరావుపేట ప్రశాంత్, అల్లం సాయి, అంకార మహేశ్ తదితరులు ఉన్నారు.

## పొలంలో పడి యువకుడు మృతి

**సూర్య కోనరావుపేట**



రోడ్డు ప్రమాదంలో పొలంలో పడి పోయి యువకుడు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన బెజగం అనిల్ (35) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శనివారం ఉదయం అనిల్ తన భార్య పిల్లలను మండలంలోని కనగర్తిలో అత్తవారింట్లో దింపి తిరిగి శివంగలపల్లెకు వచ్చాడు.రాత్రి సమయంలో కనగర్తికి వెళుతుండగా నిజామాబాద్ శివారులోని ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో మూలమలుపు వద్ద దుర్గం చిరంజీవి అనే రైతు పొలంలో పడ్డాడు. రైతు ఆదివారం ఉదయం పొలం తన పొలం దున్నుతుండగా పల్సర్ బైక్ అనిల్ బురద పొలంలో విగత జీవిగా పడి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతునికి భార్య పూజ, కుమారుడు మదన్, తల్లి దేవవ్వ లు ఉన్నారు. గత ఆరు నెలల క్రితమే అనారోగ్యంతో అనిల్ తండ్రి మృతిచెందగా ఇంటి పెద్ద దిక్కున అనిల్ కూడా మృతిచెందడంతో కుటుంబం వీధిన పడిందని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## కేదారేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో కొలువైన శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయం వద్ద సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేదారేశ్వర సేవా సమితి వారు నిర్వహించిన అన్నదానం ప్రారంభించారు.స్వామివారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బుస్స దశరథం, 21 వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కేదారేశ్వర స్వామి సేవ సమితి సభ్యులు తూప్ కారి శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్,కూరగాయల శేఖర్ మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, దువ్వ శ్రీనివాస్ వొడ్యాల వేణు, దైత సతీష్, బుస్స చందు, బుస్స బుచ్చిబాబు, బుస్స కిరణ్, బుస్స అయ్యప్ప తూప్ కారి సత్తయ్య, కోయల్ కార్ మస్తాన్ పాల్గొన్నారు.



## కోరంలో గీత కార్మికునికి తీవ్ర గాయాలు


**సూర్య బోయినపల్లి**



మండలం కోరం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పర్కాల నర్సయ్య గౌడ్కి తీవ్ర గాయాలు. వృత్తిరీత్యా ఎప్పటిలాగానే ఆదివారం మధ్యాహ్న సమయంలో గ్రామంలో పర్కాల నర్సయ్య గౌడ్ తాడు సుట్టు పట్టే క్రమంలో పై నుండి ఎండిన పోయిన కమ్మలు అతని మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని అతని చెట్టిపై నుండి కిందకు దించి ఆసుపత్రి తరలించారు.

## ఘనంగా మాజీ ఎంపీ మధుయాష్కీ జన్మదిన వేడుకలు

**సూర్య వేములవాడ**






వేములవాడ పట్టణంలో మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కీ జన్మదిన వేడుకలను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర రవితేజ సహకారంతో కేక్ కట్ చేసి అన్నార్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్, పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్, బుర్ర రవితేజ గౌడ్, వివేక్ గౌడ్, ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, నంది సాయికుమార్, సిన్నన్ ముబారిక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య గంభీరావుపేట**



వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు పదవ తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడ్డాక మరికొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 -84 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం లింగన్నపేట పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులు నర్సింగారావు కిషన్ రావు కిషన్ రామస్వామి లింగారావు సత్య భావకర్ రెడ్డి రామ్రెడ్డి లను ఘనంగా శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 403 మంది పూర్వ విద్యారులు ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. ఇకనుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.

## ప్రమాదవశాత్తు స్కూల్ వ్యాన్ దగ్ధం

**సూర్య, హుజురాబాద్**





హుజురాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్కు చెందిన స్కూల్ వ్యాన్ ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. ఆదివారం సెలవు కావడంతో స్కూలుకు సంబంధించిన వ్యాన్లన్నీ క్రీడా మైదానంలో ఉండగా ఓ పక్కగా ఉన్న వ్యాను నుండి మధ్యాహ్నం మంటలు వస్తున్నాయని గమనించిన చుట్టుపక్కల వారు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పి వేశారు. సుమారు వ్యాన్ దగ్ధం వల్ల సుమారు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. వ్యాన్ దగ్ధం కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**





జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో జి.రాకేష్ (25) అనే యువకుడు మృతి చెందాడు. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాకేష్ తన ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ జగ్గయ్యపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వాహనం అదుపు తప్పి క్రిందపడి మృతి చెందాడా లేక ఎవరైనా యాక్సిడెంట్ చేశారా అనేది తెలియలేదు. ఇది కావాలని ఎవరో యాక్సిడెంట్ చేశారని, మాకు న్యాయం జరగాలి అంటూ మృతుడి కుటుంబ సభ్యులు రోడ్డుపై టెంటు వేసుకొని శవంతో పాటు సంఘటన స్థలం వద్దనే ఆందోళనకు దిగారు.

## బాల్య మిత్రులకు సత్కారం

**సూర్య, హుజురాబాద్**



ఉన్నత స్థానాలకు ఎదిగిన బాల్య మిత్రులు బత్తిని శ్రీరామాంజనేయులు, అనగోని సదానందం గౌడ్ లను ఆదివారం హుజురాబాద్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మిత్రులు ఘనంగా సన్మానించారు. హుజురాబాద్కు చెందిన బత్తిని శ్రీరామాంజనేయులు హన్మకొండ జిల్లా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా, అనగోని సదానందం గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్గా నియమితులైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. వారి వారి రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు చింత శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ సంతోష్, పరాంకుశం కిరణ్ కుమార్, ఇజిగిరి సమ్మయ్య, చింతల రమేష్, ఎండి. చాంద్, భూసారపు వెంకటేశ్వర్లు, నల్ల సురేందర్, మంచికట్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 16 డిసెంబర్ 2024



# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని 2వ వార్డులో 15 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటికి పైగా నిదులు 2వ వార్డుకి కేటాయించి అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. జగిత్యాల అభివృద్ధి కి 100 కోట్ల కు ప్రతిపాదనలు పంపాము, ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తో ఉండి ,మున్సిపల్ నిదులు 10 కోట్ల వరకు బకాయి బిల్లులు మంజూరు చేశాం అని తెలిపారు. 20 కోట్ల పనులకు పనులు ప్రారంభం కానున్నాయి, డబల్ బెడ్ రూం ఇండ్ల



నిర్మాణం కోసం కాంట్రాక్టర్ రాని పరిస్థితి ఉందని, డబల్ బెడ్ రూం ఇండ్ల శంకుస్తాపన తర్వాత 2.5 సంవత్సరాల తర్వాత మళ్ళీ పనులు ప్రారంభించి పూర్తి చేశాం. త్వరలోనే లబ్ధిదారుల కు అందజేస్తాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కోసం 34 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. 2వ వార్డు లో 82 మందికి డబల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయటం జరిగింది. అసత్య మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టే వారు సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేపట్టాలి. భవిష్యత్‌కి ఆదర్శంగా నిలవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ బద్దం లత జగన్,సీనియర్ నాయకులు పురుషోత్తం రావు, దయాల శంకర్,బాలే శంకర్, రాజు కుమార్,గిరి, ప్రబాత్,శరత్ రావు,కౌన్సిలర్ లు చుక్క నవీన్,పంబాల రాం కుమార్,ఏ ఈ శరన్, కౌన్సిలర్ లు,యూత్ నాయకులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొడుకులకు, కోడళ్ళకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల**




కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు, కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు ఆ కొడుకులు,కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి, తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన కురపటి బుచ్చమ్మను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని,పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు రామేటి పోశెట్టి, సులోచనలను జగిత్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, జిల్లా కేంద్రానికే చెందిన జాడిమల్ల కమలమ్మను ఆమె ఇద్దరు కూతుళ్లు పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాశ్ రావు,బొల్లం విజయ్, కరుణ, ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు కాగితంపై ఒప్పంద పత్రం నోటరీ ధ్రువీకరణతో రాసిచ్చారు.

## అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తాం

**సూర్య-కోరుట్ల**



కుల సంఘ సభ్యుల అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈనెల 8 ఆది వారం రోజున సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా పొట్ట లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా గొరు మంతుల సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా బలిజ సంతో ష్ కుమార్, కోశాధికారిగా సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శిగా కండ్లే మైకల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సంఘ భవనంలో ఎన్నికల్లో ఎన్నికైన వారిని ఎన్నికల కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం సంఘ సభ్యులు అందర్నీ కలుపుకొని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. గతంలో జరిగిన అభివృద్ధికి దీటుగా తాము అభివృద్ధి చేస్తామని అన్నారు. తాము చేసే అభివృద్ధి పనులకు సంఘ సభ్యుల తో పాటు వివిధ పార్టీల నాయకుల సహకారం తీసుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో ఎన్నికల అధికారులు పసుల కృష్ణ ప్రసాద్,దామకొండయ్య, పసుల చిన్నయ్య,మగ్గిడి వెంకటి, కండ్లే గంగారాం, సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల శోభన్, దామ రాజేష్, కోడిపల్లి సురేష్, సామల రాజనర్సయ్య, పొట్ట దేవదాస్, ఉయ్యాల శేఖర్ ఎడ్ల ప్రభాకర్, మేకల మహేష్, కండ్లే నరేష్, సామల సత్యం, దామ శ్రీనివాస్, కండ్లే రాజేష్, దామ శ్రావణ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పి.సి.సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ. M.P. మధు యాస్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధు యాష్కి గౌడ్ తెలంగాణ ఉద్యమ నాయకుడని, తెలంగాణ రాష్ట్రా ఏర్పాటులో కీలక పాత్ర వహించారాని అన్నారు. పార్లమెంట్ లోపల, బయట తెలంగాణ రాష్ట్రా ఏర్పాటుకై పోరాడి, తెలంగాణ బిల్లు అమోదింప చేసి, రాష్ట్రా ఏర్పాటులో కీలక పాత్ర వహించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రా న్ని సాధంచిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, B.C. సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్టుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు m.d. నయీమ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, B.C.సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కౌన్సిలర్ పుప్పాల ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భమారెడ్డి,ముంజారాజం,రాకేష్, సంఘాని శంకర్, సురకంటి అరుణ్ రావు, అయిలి గణేష్ రెడ్డి,కొత్తపల్లి శంకర్, ఆరెల్లి వెంకటి, మంద వెంకటేష్, ఎడ్ల రమేష్, లక్ష్మి నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఆదివారం కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు, జువ్వాడికృష్ణారావుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామిమహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పడి పూజలో మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ అనుప్ రావు తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు స్వాములు పాల్గొన్నారు.

## కిరాణ దుకాణంలో చోరీ

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని శాంతి స్థూపం వద్ద ఆదివారం తెల్లవారుజామున చెట్‌పెల్లి గంగాదర్ కిరాణ దుకాణంలో చోరీ జరిగింది. దుండగులు దుకాణం వెనక వైపు నుండి లోనికి ప్రవేశించి విలువైన కిరాణ సామాగ్రితో పాటు కొంత నగదు ఎత్తుకెళ్లారు. అయితే శనివారం ఇదే గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించి వ్యాపారి దంపతులపై దాడి చేసి బంగారు ఆభరణాలు నగదు ఎత్తుకెల్లిన సంఘటన మరువక ముందే మరో చోరీ జరగడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

**- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**- పరీక్షకు ఉదయం 5274, మధ్యాహ్నం 5222 అభ్యర్థుల హాజరు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కటుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్, జేఎన్టీయూ కళాశాల, కోరుట్లలో అరుణోదయ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 10,907 మంది అభ్యర్థులకు గాను, 5274 మంది హాజరు కాగా, 5633మంది గైర్హాజరు అయ్యారని, రెండవ సెషన్‌లో 5222 హాజరు కాగా 5682 గైర్హాజరయ్యారని. వివరించారు. ఆది, సోమ వారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

**సూర్య-కథలాపూర్**



మండల వ్యవసాయ మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ పులి శిరీష, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పులి హరి ప్రసాద్ లను ఆదివారం గంబీర్ పూర్ పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారం మండలంలోని గంబీర్ పూర్ గ్రామ పద్మ శాలి సంఘ భవనంలో పద్మ శాలి సంఘం అధ్యక్షుడు రాచర్ల లక్ష్మి పతి, ఉపాధ్యక్షుడు చిలివెరి రాజేశం, తాజ, మాజీ సర్పంచులు పోతు సిందూజ-రాజ శేఖర్, గుంటుక నీరజ-మనోహర్‌లు పూల బొకె ఇచ్చి సత్కారించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి వాసాల నర్సయ్య, కోశాధికారి ఆడేపు శంకర్, కుల పెద్దలు, సభ్యులు తదితరులు ఉన్నారు.

# సింగరేణికి దేశంలోనే అత్యుత్తమ కంపెనీగా ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు

**- పర్యావరణ మైనింగ్, సోలార్ అమలులో...**

**- ఈ నెల 20న విశాఖపట్నంలో ప్రదానం చేయనున్న నిర్వాహకులు**

**- హర్షం వ్యక్తం చేసిన సీ & ఎండీ ఎన్. బలరామ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణహిత సుస్థిర మైనింగ్‌తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో కూడా విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. భారత దేశం, దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ వారు ఎంపిక చేసి ప్రతీ ఏడాది పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది "ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్" కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఈనెల 20వ తేదీన ఎనర్షియా ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో నిర్వహించే తమ జాతీయ స్థాయి 17వ బహుమతి ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణికి అందజేయనున్నారు. పర్యావరణ హిత మైనింగ్ కు పెద్దపీట వేస్తూ సుస్థిర మైనింగ్ ను విజయవంతంగా నిర్వహించటమే కాకుండా సంప్రదాయేతర ఇంధన వనరుల్లో ఒకటైన సోలార్ విద్యుత్తు ఉత్పాదనను చేపట్టి విజయ వంతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థ ను ఈ రంగాల లో జాతీయస్థాయిలో



అత్యుత్తమ సంస్థగా తమ అవార్డుల కమిటీ నిర్ణయించిం దని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ శ్రీ ఆర్.త్యా గరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. అలాగే ఒడిశా లో నైనీ బొగ్గు గనికి అనుబంధంగా పర్యావరణ హితంగా 1600 మెగావాట్ల అత్యాధునిక సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ చేపట్టే ప్రతిపాదన, రామ గుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధం కావడం, భారీ జలాశ యాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ తదితర చర్యలతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటడమే కాక వాటిని వనాలుగా పెంచుతోందన్నారు. అలాగే పర్యావరణహిత మైనింగ్ పద్ధతులైన సర్ఫేస్ మైనర్, కంటిన్యూయస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్ అండ్ కన్వేర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను బొగ్గు ఉత్పత్తిలో వినియోగిస్తూ ఆదర్శ కంపెనీగా నిలుస్తోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే 245 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను పలు ఏరియాలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తోందని, తద్వారా తన థర్మల్ విద్యుత్ వినియోగాన్ని సగానికి పైగా తగ్గించుకొని పర్యావరణకు దోహదపడుతోందని కొనియాడారు. సింగరేణి థర్మల్ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే బాటమ్ యాష్, ఫ్లై యాష్లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పర్యావరణానికి దోహదపడుతోంది.సింగరేణి పర్యావరణ హిత చర్యలకు గుర్తింపు: సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఎనర్షియా వారు ప్రకటించిన ఈ జాతీయ స్థాయి అవార్డు సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని, సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని సంస్థ సీ & ఎండీ ఎన్. బలరామ్ తన హర్షం ప్రకటించారు.

## పోలింగ్ బూత్‌ల వారిగా కమిటీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ, క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆదివారం బిజెపి జిల్లా ఎన్నికల పరిశీలకులు అయ్యన్న గారి భూమన్న పరిశీలించారు. పోలింగ్ బూతుల వారిగా కమిటీలు వేయాలని రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పెద్దపల్లి జిల్లాలోని 838 పోలింగ్ బూత్‌లో అధ్యక్ష కార్యదర్శులతో పాటు 31 మంది సభ్యులతో కమిటీలు ఎన్నుకొనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యం కల్పించనున్నామని ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని అన్నారు. రామగుండం అసెంబ్లీలో పోలింగ్ బూత్ కమిటీ ఎన్నికలు ప్రారంభించామని పెద్దపల్లి,మంథనిలో పోలింగ్ బూత్ కమిటీలు వేయనున్నామని ఈ నేపథ్యంలో జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లా సభ్యత్వ ప్రబారి ఆర్మూళ్ళ పోచం, బిజెపి జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు,మండల పార్టీ అధ్యక్షులు ఇన్చార్జిలు తంగెడ రాజేశ్వరరావు, శ్రీనివాస్ యాదవ్, రాజగోపాల్, వేల్పుల రాజన్న, శ్రీకాంత్,కారంగుల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి యాదవ్, సిలివేరి సంపత్, కూకట్ల నాగరాజు,కందుల శ్రీనివాస్, నల్ల వేణి శంకర్, చర్లపల్లి రాజు, అనిల్ రావు, కారంగుల నవీన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంఎస్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ లో ఎంఎంఎస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎండి మోయిన్ పాషా రోగులను పరీక్షించారు. ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి పక్షవాతం, థైరాయిడ్ ఆర్థోపెడిక్, చర్మం, గుండె, లివర్, కిడ్నీ, ఊపిరితిత్తులకు సంబంధించిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

## నేత్ర దానం

**సూర్య సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండల చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగంపల్లి సతీష్ వాళ్ళ అమ్మమ్మ ఓరుగంటి రాజమ్మ పరమపదించగా నేత్రదానం చేసినారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశివ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు బొజ్జ నరసింహచారి, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చుగి రాము, చత్రపతి శివాజీ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపెల్లి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, జంగపల్లి చిన్న శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యల సాధనకు బస్సు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సూర్య మంథని**



మంథని సి.ఐ.టి.యు మండల కమిటీ ఆధ్వర్య ంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆశ వర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు హామీ ఇచ్చిన విధంగా 18 వేల రూపాయలు వేతనం నిర్ణయిం చాలని, పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, అధిక పని భారాన్ని తగ్గించాలని, పెండింగ్ సర్వే బిల్లులను చెల్లించాలని తెలం గాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు )రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర బస్సు జాత కార్యక్రమంలో మంథని మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సి.ఐ.టి.యు జిల్లానాయకులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, అశోక్, మహేందర్ పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు

**- ఎమ్మెల్యే విజయరమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎస్సారెస్పీ డి83/22ఆర్ నుంచి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంట వద్ద ఉన్న డి83/ 22ఆర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎదులపురం వరకు 83 కాలువను ఎమ్మెల్యే ఎస్సారెస్పీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువలో అక్కడక్కడ పూడకతో నిండిపోయిగా మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. రాబోయే వేసవిలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గత వేసవిలో జాఫరాన్పేట శివారులో ఎస్సారెస్పీ కాలువ పూడికతో నిండిపోగా సుమారు మూడు కిలోమీటర్ల కాలువ పూడిక తీయించడం జరిగిందని తెలిపారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కాల్వలో ఎక్కడైనా మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంటే వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు, మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు నర్సింహా రెడ్డి,రామిడి తిరుపతి రెడ్డి,ఎనగందుల ప్రదీప్, భూతగడ్డ సంపత్,అరె సంతోష్,గజానావేణి సదయ్య,తూముల శుభాష్, ఉప్పు రాజు, కలవేణి మహేందర్, నల్లాల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కళ్ళకు గంతలు కట్టి నిరసన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత 6రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె లో బాగంగా కళ్ళకు గంతలు కట్టి నిరసన తెలిపారు.పెద్దపెల్లి శిబిరాన్ని సిపిఐ జాతీయ సలహాదారులు చాడ వెంకట్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్ ప్రెసిడెంట్ ఎస్ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ఎం తిరుపతి, పిఆర్టియు కమాన్పూర్ మండల్ జనరల్ సెక్రెటరీ పి సత్యనారాయణ,రామగుండం మండల అధ్యక్షులు ఎస్ ప్రతాపచారి, టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు రవికుమార్, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కుంబాల సుధాకర్, కేజిబివి రాష్ట్ర నాయకురాలు పుల్లూరి సంధ్యారాణి, రాజకుమార్, మల్లన్న, ఉద్యోగులు, సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్,



ఐఇఆర్పి, పిటిఐ కొల్లూరు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్, సిఆర్టి పిజి, సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, ఏఎన్ఎం, పిఈటి, అకౌంటెంట్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**





పెద్దపల్లి టి యు టి ఎఫ్ యూనియన్ ఎన్నిక సమావేశం నిర్వహించారు. పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ హాజరయ్యారు. అధ్యక్షులుగా కే.కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా కాంపెల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కాట నర్సయ్య గౌడ్,ఉపాధ్యక్షురాలిగా తిరుమల, కోశాధికారిగా గట్టు శ్రీనివాస్, ఆడిట్ సభ్యునిగా సీ హెచ్. తిరుపతి, కార్యదర్శులుగా గండ్ల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, రమేష్, భాస్కర్, రహీమ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి, వారికి బేసిక్ పే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె శ్రీనివాస్, మంజుల, రాజేష్, ప్రణయ్, శ్రీ విష్ణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక దేని కోసం

## - మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ పోటీ చేస్తుంది
## - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సూర్య-గోదావరిఖని**



కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ జమిలి ఎన్నికలకు తహతహలాడుతున్నారని, ఒకే దేశం ఒకే ఎన్నిక దేని కోసం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ రామగుండం నగర సమితి జనరల్ బాడీ సమావేశం స్థానిక భాస్కర్ రావు భవన్ లో ఆ పార్టీ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెట్రోల్, గ్యాస్ లాంటి వాటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకుండా ఒక్కో వస్తువుకు ఒక్కోరకమైన పన్నులు విధిస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల విషయానికి వస్తే మాత్రం ఒకే దేశం.. ఒకే ఎన్నిక అనడం హాస్యాస్పదమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజాన్ని ఆదరిస్తున్నారని, అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావడమే ఇందుకు తార్కాణమని అన్నారు. డిసెంబర్ 26న సిపిఐ పార్టీ 100 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడ వాడన, గ్రామ గ్రామాన వంద వసంతాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని చాడ పిలుపునిచ్చారు.100 సంవత్సరాల చరిత్రలో కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసిందని రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువకులు, మహిళలకు సంబంధించిన అనేక హక్కులు సాధించడంలో ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. రాబోయే కాలం అంతా ఎన్నికల కాలమని స్థానిక సంస్థలతో పాటు పంచాయతీ, మండల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ రాబోయే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచి కౌన్సిల్ లో అడుగు పెట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సహాయ కార్యదర్శి గోశిక మోహన్, మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, కేంద్ర కార్యదర్శి కే.స్వామి, ఆర్జీ-1 కార్యదర్శి ఆరెల్లి పోషం, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఒదెమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మీనారాయణ, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులతో పాటు 200 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, వై.లేనిన్, మొండి, దప్పు రాజు, ఆసాల రమ విప్లవ గేయాలు ఆలపించారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో "నిసర్గ" పేరిట ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో "నిసర్గ" అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిసర్గ అనే అంశం ఆధారంగా (ప్రకృతితో పాటు సాగే జీవన ప్రయాణం) జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన నృత్యం, రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో ప్రకృతి మరియు భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రకృతి, ప్రకృతి లోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రకృతిని, ప్రకృతి వనరులను సద్వినియోగ పరుచుకుంటూ ప్రకృతితో మమేకమై జీవించాలని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత,వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రొఫె. వి.యు.ఎం. ప్రసాద్, టి.యస్.వి.రమణ,హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రవీంద్ర పాత్రో, భవానీ, సరిత, రాము, నాగరాజు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





## కోరుట్లలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తా

**సూర్య-కోరుట్ల**



కోరుట్లలో క్రికెట్ క్రీడా కారుల కోసం ప్రత్యేక మైదానం ఏర్పాటు చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు అన్నారు. ఆదివారం ఆయన కోరుట్లలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన కేపీఎల్ క్రీడాకారుల వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు పేరిట క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ను హెచ్సీఏ తో గుర్తింపు వచ్చేందుకు ధన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం కేపీఎల్ క్రికెట్ క్రీడాకారుల వేలం పాటను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేపీఎల్ టోర్నీ నిర్వాహకులు మొయిజ్, బాలరాజ్,అబూబకర్,అస్లాం వాసి కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ బోయిన సత్యం, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, తిరుమల గంగాధర్, జిందమ్ లక్ష్మీనారాయణ, నయం మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తుంగూరు గ్రామంలో మల్లయ్యకి ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ కావడంతో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార సహాయం పొందటానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెరుపురి సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, యూత్ అధ్యక్షులు అఖిల్ గౌడ్, నర్సింగరావు (బంటీ), సీనియర్ నాయకులు తిరుపతి, ప్రవీణ్, అభిలాష్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిరామ దేవాలయంలో ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో రెండవ షిరిడిగా పేరుగాంచిన శ్రీ సాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 8 నుండి ప్రారంభమై ఆదివారం వరకు సామూహిక గురు చరిత్ర పారాయణ మహా యజ్ఞం ఘనంగా నిర్వహించబడినవి. ముగింపు కార్యక్రమాలలో భాగంగా ఉదయం లక్ష్మి సమేత దత్తాత్రేయ స్వామి వారి చర ప్రతిష్ట, తదుపరి పూర్ణాహుతి, మండప ఉద్వాసన, స్థాపితకలశముచే దత్తాత్రేయ స్వామికి అభిషేకం, పారాయణం చేసిన భక్తులకు పారాయణం చేసిన గ్రంథము, స్థాపిత కలశ కొబ్బరికాయ వితరణ, గురుస్థాన్లో గల సాయినాథునికి భక్తులచే పాలాభిషేకం సాయంత్రం నాలుగు గంటలకు సాయినాథుని, దత్తాత్రేయ స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి రథోత్సవము సాయంత్రం దేవాలయం నుండి బయలుదేరి కొత్త బస్టాండ్,ప్రసాద్ సెలెక్షన్ రోడ్డు,కూరగాయల మార్కెట్,జవహర్ రోడ్డు, వెంకటేశ్వర స్వామి దేవాలయం, గాంధీ రోడ్,కార్గిల్ చౌక్, లక్ష్మీ టాకీస్, ఝాన్సీ రోడ్,కల్లూరు రోడ్డు, కొత్త బస్టాండ్ మీదుగా తిరిగి దేవాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి కాంతారెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## క్రైస్తవుల ఇళ్లలో క్యారల్స్ సంబరాలు

**సూర్య జగిత్యాల**



క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రతి క్రైస్తవుని ఇళ్లలో జరుగుతున్న క్యారల్స్ వేడుకలతో విశ్వాసులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జగిత్యాల ఫాస్టేట్ చైర్మన్, సిఎస్ఐ వెస్లీ చర్చ్ ఫాదర్ జీవరత్నం ఆధ్వర్యంలో క్రైస్తవుల కుటుంబాల ఇళ్లను సందర్శిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. క్రిస్మస్ వేడుకలలో క్యారెల్స్ ఒక భాగం కాగా ఎముకలు కొరికే చలిలోనూ ప్రతి రోజు సాయంత్రం నుంచి రాత్రి వరకు వేడుకలు ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఆలయ కమిటీ పెద్దలు, సంఘ సభ్యులు ఒక బృందంగా ఏర్పడి ఆలయ సభ్యుల ఇళ్లను దర్శిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు ప్రతి సభ్యుడి ఇంటికి వెళ్లి క్రిస్మస్ పాటలతో ఏసుక్రీస్తు జననంకు సంబంధించి దైవ సందేశాన్ని అందిస్తూ కుటుంబాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. ఆలయ గురువు జీవరత్నం మాట్లాడుతూ పట్టణానికి చెందిన ప్రముఖులు కూడా క్రిస్మస్ క్యారెల్స్ ను ఆహ్వానించడం ఇక్కడ సాంప్రదాయంగా ఉందన్నారు. వారి ఆహ్వానం మేరకు వారి ఇళ్లను కూడా దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ క్యారెల్స్ ప్రార్థనలు 25 డిసెంబర్ క్రిస్మస్ వరకు కొనసాగుతాయన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన టీజీవో సంఘ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన టీజీవో సంఘ నాయకులందరూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చమిచ్చి సంఘ సభ్యులను పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నూతనంగా ఎన్నికైనటువంటి గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, కార్యదర్శి డా.అరవింద్ రెడ్డిని వారి కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోల నాయకులు, టీజీవో నాయకులు మంత్రిని కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న మాకు ఎలాంటి భద్రత భరోసా గ్యారెంటీ లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను (సీపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) ను పునరుద్ధరించే విధంగా, ఆదాయ పన్ను పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచేందుకు తమరు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మీరు కూడా మా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, మడి పెల్లి కాళీ చరణ్ గౌడ్ ,కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, డాక్టర్ అరవింద్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ నాగరాజు, లైబ్రేరియన్ రామ్మోహన్, వెంకటేశ్వరరావు, రామచంద్రారెడ్డి, రాజేశ్వరి, గడ్డం సుధాకర్, లక్ష్మీనరసింహారావు, రోహిత్, వీణ, మమత, అభినయ్ రెడ్డి రాజు, కొండల్ రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, చంద్రకళ, రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్, జోయల్, రాకేష్, హమీద్ షా, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## - కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ టి యు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పి.ఆర్. శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ జి. శ్రీనివాస్, కే. లక్ష్మణరావు, వెంకటస్వామి తెలంగాణ బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ



ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మెకు వారు సంఘీభావం తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్‌లను కరీంనగర్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఉద్యోగులు కలిసి ఇది పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ మీ యొక్క సమస్యలను శాసనసభ సమావేశంలో శాసనసభ్యుల ద్వారా లేవనెత్తుతామని తెలిపారు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర,బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం. అజిత,బి రమాదేవి,ఎన్ పూర్ణిమ గౌతమి,పి.మాధవి,పి కిరణ్ జ్యోతి,ఎం స్వప్న, ఏ సునీత,పి కవిత, వై.భార్గవి, ఇ.లావణ్య, కే. సుప్రియ,కే.రజిత, జి పుష్కరాణి,కె మధులత, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్‌కు అన్యూహ్య స్పందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శ్రీ శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని మరియు చేసిన కృషి చానా చారిత్రాత్మకమైనదని, మరవలేనిదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీ శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భారతదేశ గర్భించదగ్గ శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజన్ గారు చిన్నతనం నుండే గణిత శాస్త్రంపట్ల శ్రద్ధ చూపెడుతూ గణిత





శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు.ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ఈ విధంగా రామానుజన్ విశిష్టతను విద్యార్థులు తెలపడానికై మరియు గణిత శాస్త్రంలో పట్టు సాధించే సాదింప చేయడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారి వారు చేసిన సేవలు తెలపడానికై మరియు జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 ను చాలా అట్టహాసంగా తెలంగాణ మరియు మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలల కు చెందినటువంటి 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది అని చెప్పారు. కరీంనగర్ జిల్లా కేంద్రంగా నిర్వహింపబడినటువంటి ఈ పరీక్షలో సుమారు 5197 విద్యార్థులు పాల్గొని వారు ప్రతిభను చాటారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15809 మంది విద్యార్థులు హాజరై, ప్రతిభను చాటానని చెప్పారు ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించినటువంటి విద్యాసంస్థల ప్రతినిధులకు, విద్యార్థులకు పేరు పేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 22వ తేదీన అతిథిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.పరీక్ష నిర్వహించిన తీరు చాలా ఆదర్శనీయంగా ఉన్నదని మరియు ప్రశ్నలు చాలా చాకచక్యంగా అడిగారని విద్యార్థులు యజమాన్యాన్ని ప్రశంసించారు. నిర్వహణ చాలా బానిర్వహణ విచ్చేసినటువంటి తల్లిదండ్రులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ శ్రేయోభిలాషులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నందయ్య మరణం పార్టీకి తీరని లోటు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల మాజీ ఎంపీటీసీ అలువోజు నందయ్య మర ణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. మధురానగర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందం డం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నందయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ సివిల్ ఆస్పత్రికి తరలించగా ఎమ్మెల్యే దగ్గరుండి పోస్టుమార్టం చేయించారు. నందయ్య లాంటి మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# నేడు జూలపల్లిలో ఉచిత వైద్య శిభిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మండలంలోని జూలపల్లి గ్రామంలోని యాదవ కమ్యూనిటి ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో సోమవారం మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ వైద్య శిభిరంలో బీపీ, జీఆర్బీఎస్, ఈసీజీ తదితర పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనరల్ ఫిజీషియేన్ డా, ఆర్. నాగరాజు, ఆర్థోపిడిషియన్ డా, సీ. వేణుగోపాల ఆధ్వర్యంలో రోగులను పరీక్షించనున్నట్లు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయ స్థాయి పాఠశాలల యోగాసన పోటీలకు జిల్లా విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 16 నుండి 20 వరకు కోయంబత్తూర్ లో జరుగు జాతీయ స్థాయి పాఠశాలల యోగాసన అండర్ 14 పోటీలలో కరీంనగర్ జిల్లా నుండి దేవంపెల్లి గురుకుల పాఠశాలలో చదువుచున్న తీట్ల హర్షిత్ బాలాజీ, పురాణం దీపక్, జుట్టు అశ్విత్, జిల్లా నుండి రాష్ట్ర జట్టుకు కోచ్‌గా పి రామకృష్ణ మేనేజర్ గా కొరిమి అనిల్ కుమారులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి జనార్ధన్ రావు,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గోలి జగన్నాథం, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణు, జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తపరిచారు.

# అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు పట్టణానికి చెందిన దూసలావణ్య-రాము కుటుంబ సభ్యులు రూ.18,018 రూపాయల విరాళం ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు దాతలు విరాళాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబ ఆలయ ట్రస్టు చైర్మన్ గుర్రం హన్మంత రెడ్డి,శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్నం మునీందర్, దండే లింగన్న, కటుకం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుకు ఒకే ఈతలో రెండు దూడలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లిలో ఓ ఆవు ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది. గ్రామానికి చెందిన జంపాల రాజేశ్వరి అనే మహిళా రైతు ఆవులను పోషిస్తోంది. సాధారణంగా ఆవు ఒక ఈతకు ఒకే దూడకు జన్మనిస్తుంది. కానీ నిన్న సాయంత్రం ఆవు రెండు దూడలకు జన్మనివ్వడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రాజేశ్వరి మాత్రం ఆ రెండు దూడలకు రామ లక్ష్మణు లుగా నామకరణం చేసి వాటిని అలా పిలుస్తూ సంతోషపడుతోంది.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు, వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కిసాన్ నగర్ మూడో డివిజన్లో ఒమేగా సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిబిరంలో స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ప్రారంభించగా అత్యధిక సంఖ్యలో ప్రజలు రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు, గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ గుర్తింపు టెస్టులు Pap smear test చేయించుకోవడం జరిగినది.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలతో మాట్లాడుతూ రోగం వచ్చినప్పుడే హాస్పిటల్ కి వెళ్ళాలి అనే మూస పద్ధతిని వదిలివేసి మూడు నాలుగు నెలల కు ఒకసారి రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.అలాగే మహిళలలో వారికి తెలియకుండానే క్యాన్సర్ బారిన పడుతున్నారని అందుకని ప్రాథమిక స్టేజ్ లోనే ఆ రోగాన్ని గుర్తించేందుకు పరీక్షలు జరిపేందుకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నుండి డాక్టర్ దీప్తి,అవినాష్, రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**సూర్య, హుజురాబాద్**



ఆర్టీసీలో రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మిక సంఘ నాయకులు అన్నారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంగం అధ్యక్షులు ఆర్.చారి మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం రిటైర్డ్ కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్యాలయాల్లో రిటైర్డ్ ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలు బాగా ఉన్నాయని అన్నారు. హయ్యర్ పింఛన్ అమలు కావడంలేదని, అధికారులు సైతం తమ బాధలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్మెంట్ కార్మికులకు అందాల్సిన బెనిఫిట్స్అమలు కావడం లేదని, రిటైర్మెంట్ కార్మికులకు సూపర్ లగ్జరీబస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేయాలని, ఈ విషయాన్ని ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ పరిశీలించాలని అన్నారు. వృద్ధులమైన రిటైర్మెంట్ కార్మికులకు సరైన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి తవటం సంపత్ కుమార్ ముఖ్య సలహాదారుడు టీ. కనకయ్య ట్రెజరర్ పాండారి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ఇవి ఆర్ నరసయ్య, ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య, వై కే స్వామి, ఆర్ఆర్ పతి, మండల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కై ప్రణవ్ కి వినతి పత్రం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో త్రాగు నీరు కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, కొన్ని సీసీ రోడ్లు, డ్రైనేజీల సమస్య ఉందని అవి త్వరగా పూర్తి చేయాలని హుజురా బాద్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుని నాయకులు మద్దుల ప్రశాంత్, పోతరవేణ సతీష్ కుమార్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ మొన్న జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్‌లో భాగంగా వీణ వంక మండలం నర్సింగాపూర్ గ్రామ బిసి ముద్దుబిడ్డ పోతరవేన సతీష్ కుమార్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఘనంగా సన్మానించి చురు గ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన గడపగడపకు పథకాలను తీసుకువెళ్లాలని కోరారు. అలాగే రాబోయే మండల బాడీ ఎలక్షన్‌లో చురు గ్గా పాల్గొనే యువతకే అవకాశం ఇస్తా సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, ఉపాధ్యక్షులు ధర్మముల శ్రీకాంత్, మద్దుల ప్రశాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని.. తల్లిదండ్రులు సైతం పిల్లలను ప్రోత్సహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రతి ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మాస్క్ ఇన్ స్టిట్యూట్ ఆధ్వం ర్యంలో ఆర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్ర మంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (సప్తగిరి, రాంనగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలు, చింతకుంట ప్రాథమిక పాఠశాల) పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నారు. ఆత్మవిశ్వాసం, గ్రూప్ యాక్టివిటీస్, రీడింగ్ స్కిల్స్, స్టోరీ టెల్లింగ్, నటన, మెమొరీ ఇంప్రూవ్మెంట్, వ్యక్తిత్వ వికాసం, బాడీ లాంగ్వేజ్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. అందులో



భాగంగా ఆదివారం విద్యార్థులు ప్రదర్శించిన పలు నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంచి శిక్షణ అందించాలని నిర్వాహకులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనలోని భయం తొలగి ప్రతిభ బయటకు వస్తుందన్నారు. సృజనాత్మకత కూడా పెరుగుతుందన్నారు. చదువును కూడా సీరియస్ గా తీసుకుంటూ.. ప్రతి ఆదివారం శిక్షణ తరగతులకు హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డికి సూచించారు. మనమే సినిమా చూసిన అందులోని సంభాషణలు, నటన తీక్షణంగా పరిశీలించాలని విద్యార్థులకు సూచించారు. కథలు చెప్పడం సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మాస్క్ ఇన్ స్టిట్యూట్ చైర్మన్ భూనాత చారి, ఇన్ స్ట్రక్టర్ శివరాం రెడ్డి, కోఆర్డినేటర్ వంగళ శ్రీధర్ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంగాధర (మధురనగర్ ) ప్రధాన కూడలిలో ట్రాఫిక్ నియంత్రించాలి

**- సిపితో మాట్లాడిన ఎమ్మెల్యే - సమస్యను ముందే చెప్పిన సూర్య దినపత్రిక**

**సూర్య గంగాధర**

నిత్యం రద్దీగా ఉండే గంగాధర మధుర నగర్ ఎక్స్ రోడ్డు జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి నాలుగు జిల్లాలకు కూడలిగా నిలయంగా ఉంది. ఈ కూడలి ప్రాంతంలో వ్యాపారస్తులు, కూలీలు, ఆర్టీసీ బస్సుల హాల్టింగ్, గ్రానైట్ వాహనాలు పాఠశాలల, కళాశాల వాహనాలు, పాదాచారులు, ద్విచక్ర వాహన దారులు ఆయా వృత్తులలో పనులు ముగించుకొని స్వస్థలాలకు వెళ్లుచున్నా క్రమంలో ఒక్కసారిగా కూడలి ప్రాంతానికి రావడంతో రద్దీగా మారింది. ఈ సమస్య ఉదయం, సాయంత్రం వేళలో ఈ రద్దీ ఎక్కువగా కొనసాగుతుంది. సమస్య గుర్తించి గత నెల 15వ తేదీన సూర్య దినపత్రికలో గంగాధర ప్రధాన కూడలి లో భారీగా ట్రాఫిక్ జామ్ అనే శీర్షికతో ప్రచురితమైంది. ట్రాఫిక్ నియంత్రిం చడానికి ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో ఉండక పోవడం మూలాన వాహన దారులు అదుపుతప్పి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. శనివారం కూడలి సమీపంలో రెండు ద్విచక్ర



గంగాధర ప్రధాన కూడలిలో భారీగాట్రాఫిక్ జామ్

సూర్య గంగాధర

గంగాధర మండలం మధురానగర్ ఎక్స్ రోడ్డు జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జాముకు దారి తీస్తుంది. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రధాన కూడలి వద్దకు ఒకసారిగా స్కూల్ బస్సులు ద్విచక్ర వాహనాలు ఆర్టీసీ బస్సులు అధికలోడుతో వెళుతున్నటు వంటి గ్రానైట్ లారీలు కూడలి రోడ్డుపైకి వచ్చేసరికి ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని ప్రయాణికులు వాపో తున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం సాయంత్రం వేళలు ట్రాఫిక్ నియంత్రకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వాహనాలు ఢీకొని నందయ్య అనే వ్యక్తి మరణించడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్పందించి కరీంనగర్ సిపి అభిషేక్ మహంతితో మాట్లాడి ట్రాఫిక్ నియంత్రించడానికి సిబ్బందిని ఏర్పాటు చేయడం ఉపశమనం కలిగిస్తుందని ప్రజలు,ప్రయాణికులు భావిస్తున్నారు

# సజావుగా జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలు

**-బందోబస్తు మధ్య గ్రూప్ 2 ప్రశ్నాపత్రాలు తరలింపు -పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఆదివారం ఉదయం తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్ వద్దగల స్ట్రాంగ్ రూమ్ నుంచి గ్రూప్ 2 పరీక్షల ప్రశ్నాపత్రాల తరలింపు ప్రక్రియను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య తో కలిసి పరిశీలించారు. అనంతరం తంగలపల్లి మండలంలోని తాడూరు గ్రామంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సిరిసిల్లలోని గీతా నగర్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్ నుంచి ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించామని అన్నారు. పరీక్ష కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, ఎక్కడ ఎటువంటి సమస్య రాలేదని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నియమాలను పాటిస్తూ పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం పనిచేయాలి...

**- కష్టపడిన వారికి గుర్తింపు - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**- పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...**



**సూర్య-పెద్దపల్లి రూరల్**

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం పనిచేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్ డి డి ఎం పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి నూతన పాలకవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. వారిలో చైర్మన్ గా ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ గా కూర మల్లా రెడ్డి సభ్యులు గా సోమ చంద్రయ్య (రాగినేడు), మాదగోని శ్రీనివాస్ (గుర్రాంపల్లి), కొలిపాక కనకయ్య (కనగర్తి), వేగొళపు పెద్ద రాజేశం (తుర్కల మద్దికుంట), పిట్టల కొమురయ్య (పిట్టల ఎల్లయ్యపల్లి/ కనగర్తి), గౌసేమియా (అందుగులపల్లి) , గోపతి సదానందం (ఓదెల), కొల్లూరి రాంచంద్రం (కొలనూరు), తిప్పరపు ప్రభాకర్ (గూడెం), సరోత్తం రెడ్డి (పెద్ద బొంకూర్), ఎడ్ల మహేందర్ (పెద్దపల్లి)లు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పార్టీ కోసం ఈ ర్ల స్వరూప పనిచేసిందని, కష్టపడిన వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. మార్కెట్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఏడాదిలోనే పెద్ద పెల్లి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపి 1000 కోట్ల పనుల కోసం నిధులు కేటాయించారని తెలిపారు. పెద్ద పెల్లిలో రూరల్, మహిళ, ట్రాఫిక్ ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్లు మంజూరయ్యాయని అన్నారు . పెద్ద పెల్లి ఆసుపత్రి 50 పడకల నుండి వంద పడకలు, అలాగే ప్రమాదాలను నివారించేందుకు పెద్దపల్లి బైపాస్ రోడ్డు, జిల్లా కేంద్రంలో బస్సు డిపో మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్, సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ లు, మాజీ జెడ్పిటిసిలు బండారి రామ్మూర్తి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వీరాజ్, సింగిల్ విండో చైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన డైట్ చార్జీలను కస్తూరిబా పాఠశాలకు వర్తింప చేయాలి

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**సూర్య,సారంగాపూర్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యాలయాలకు పెంచిన డైట్ చార్జీలను రాష్ట్రంలోని కస్తూరిబా పాఠశాలలకు కూడా వర్తింప చేయాలని నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సారంగాపూర్ మండల కేంద్రంలో ని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ కింద పాఠశాలల్లో రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలున్నాయని,అందులో పనిచేస్తున్న వారిని సర్వ శిక్ష అభియా న్ ఉద్యోగులతో పాటు కస్తూర్బా పాఠశాలల సిబ్బంది కూడా రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెసిఆర్ మొదలుపెట్టిన గురుకుల పాఠశాలల లక్ష్యాన్ని దెబ్బతీయ కూడదన్నారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ప్రభుత్వం రాజీ పడకూడదన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వస్తువుల గురించి ఆరా తీశారు. విద్యా బోధన జరుగుతున్న విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబారి గంగాధర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 9,642 కేసులు పరిష్కారం

**-82 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.8,58,716 తిరిగి అందజేత**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**



**సూర్య-గోదావరిఖని:**

రామగుండం కమిషనరేట్ పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై 9,642 కేసులు పరిష్కారమైనట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న కాంఫౌండబుల్ కేసులు 784, డ్రంక్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ యాక్ట్ యాక్ట్ కేసులు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 3,045 కేసులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ కింద నమోదైన 428 కేసులు, ఈ పెట్టీ కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన, ఇతరాత్ర కేసులు 5,385 మొత్తం 9,642 కేసులు పరిష్కరించబడినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా 82 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ. 8,58,716 తిరిగి అందజేసినట్లు చెప్పారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది 15 రోజుల నుండి ఆయా కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించడం ద్వారా పెద్ద మొత్తంలో కేసులు పరిష్కరించబడినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే కేసుల పరిష్కారంలో రామగుండం కమిషనరేట్కు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన ఇక్కడి కమిషనరేట్ పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే వీరికి రివార్డ్స్ అందజేయడం జరుగుతుందని, వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తులకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామం వద్ద కరీంనగర్ ప్రధాన రహదారిని దాటుతున్న గుర్తుతెలియని మగ వ్యక్తి సుమారు 30 సంవత్సరాలు ని హైద్రాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న వాహనం ఢీ కొట్టగా కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా చనిపోయాడని నిర్ధారించడం జరిగింది. డెడ్ బాడీ మార్చురీ లో ఉంచడం జరిగింది. ఈ ఫొటోలో ఉన్న వ్యక్తిని గుర్తుంచిన వారు 8712670771 సమాచారం ఇవ్వాలని గన్నేరువరం ఎస్ఐ తెలిపారు.

# సింగరేణి సీ అండ్ ఎండీ @ 18,500 మొక్కలు

- విద్యుత్ కేంద్రంలో 209 మొక్కల నాటిన సీ అండ్ ఎండీ బలరాం
- పర్యావరణ యజ్ఞానికి బలరాముడి చిరుచేయూత
- మొక్కల ఏరియాలో జియో ట్యాగింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆయన పేరు నునావత్ బలరాం, చదువు ఐ.ఆర్.ఎస్, ఆయన వృత్తి సింగరేణి సంస్థ సీఅండ్ ఎండీ తెలంగాణలో అతిపెద్ద సంస్థ ఆరు జిల్లాల్లో విస్తరించి ఉంది. సుమారు 60 వేల మంది ఉద్యోగులు 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్షలాది రూపాయల లాభాల బాటలో నడిచే సింగరేణి సంస్థలు అయినా ఒక సామాన్య మానవుని లాగా పార పట్టుకుని మొక్కలు నాటడం ఆయన ఆనవాయితీ. అలాంటి తెలంగాణ ట్రీ మ్యాన్ అవార్డు గ్రహీత, సింగరేణి సంస్థ సీ & ఎండీ నునావత్ బలరామ్ ఆదివారం శ్రీరాంపూర్ డివిజన్ జై పూర్ లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో స్వయంగా పార పట్టుకుని 209 మొక్కలను నాటి పర్యావరణ స్ఫూర్తిని చాటారు. దీనితో ఆయన రికార్డు స్థాయిలో 18, 500 మొక్కలు నాటడం పూర్తి చేశారు. దేశంలో





ఈ విధంగా ఒక అత్యున్నత అధికారిగా ఉంటూ వేలాది మొక్కలు నాటిన ఘనత నునావత్ బలరామ్‌కే దక్కుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్బన ఉద్గారాలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ కు దారి తీస్తున్న క్రమంలో వరదలు, కరవు లాంటి ప్రకృతి విపత్తులు తరచూ సంభవిస్తున్నాయని,ఇకనైనా మానవాళి మేల్కొని మొక్కలు నాటుతూ భూమాతను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాను స్వయంగా ఇప్పటివరకు ఆరు జిల్లాలలో 40 చోట్ల పైగా మొక్కలను పెద్ద సంఖ్యలో నాటానని ఇందులో 35కు పైగా మినీ ఫారెస్టులుగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని, ముఖ్యంగా నాటిన మొక్కల్లో 90 శాతంపైగా వృక్షాలుగా మారడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని సూచించారు. ఎన్ బలరామ్ ఐదేళ్ల క్రితం ఈ మొక్కలు నాటే మహా యజ్ఞానికి స్వీకారం చుట్టారు. 2019 జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కల్ని కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో నాటడంతో ఈ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుండి ఆయన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఖాళీ ప్రదేశాల్లో ప్రతి ఏడాది మొక్కలు నాటుతూ వస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఆయన 18 291మొక్కలు నాటారు. ఆదివారం ఆయన సింగరేణి థర్మాలు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడి ఖాళీప్రదేశంలో మరో 209 మొక్కలు నాటి 18,500 మైలురాయిని చేరుకున్నారు. తాను నాటిన మొక్కల ప్రదేశాలు అన్నిటికీ ఆయన జియో టాగింగ్ చేశారు. నిత్యం ఆ మొక్కలు ఎలా పెరుగుతున్నాయి అనేది తన కార్యాలయంలో జియో టాగింగ్ ద్వారా పరిశీలిస్తుంటారు. నేడు ప్రపంచానికి యుద్ధాల కన్నా పర్యావరణ విధ్వంసం వల్లనే ప్రమాదం ఎక్కువగా ఉందని, కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం పై శ్రద్ధ వహించాలని భూమాతను రక్షించుకోవడానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు.

## లయన్స్ క్లబ్ సెంటినరీ కాలని జనరల్ బాడీ సమావేశం

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోలుమూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం స్పెషల్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, డిస్టిక్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు, డిస్టిక్ చైర్ పర్సన్ రాజేందర్, రీజినల్ జోనల్ చైర్ పర్సన్ సంపత్ రావు విచ్చేశారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఈ సంవత్సరంలో చేసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథి డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి గ్రామంలో కంటి పరీక్షలు మరియు డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి పేదలకు సహాయం చేయాలని తెలపడం జరిగింది. సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ కి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందంజలో ఉండాలని కోరుతూ భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. అనంతరం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు ను శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్ చంద్ర ప్రకాష్, లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులను సన్మానించిన గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ సెలెక్షన్ ఫలితాలు వెలువడడంతో కోనరావుపేట మండలానికి చెందిన ముగ్గురు యువకులు ఉద్యోగాలు సాధించారు.సుద్దాల గ్రామానికి చెందిన యువకులు పల్లి వేణు,అలువాల అరవింద్ బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించగా, మరిమడ్లకు చెందిన చెన్నాల రాకేష్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ జనరల్ డ్యూటీ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా మరిమడ్ల గ్రామస్తులు ఉద్యోగం సాధించిన రాకేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి దిలీప్ కుమార్, ఆకుల చిన్న చంద్రం, బొల్లాం శ్రీనివాస్, ఇడ్ల సత్తయ్య, తోట్ల బాబు, పుల్కాం మల్లేశం, మంద రెడ్డి, తిక్కల రాజు, జింక సుధాకర్, జింక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ధనుర్మాస వ్రత పవిత్ర అధ్యాయనోత్సవాలు ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**



మాసానం మార్గ శీర్ష: మాసాలలో మార్గశీర్షం నేనే అని శ్రీ మహా విష్ణువు చెప్పిన విధంగ వైష్ణవ క్షేత్రాలు (ఆలయాలు) (వ్రైష్ణవులు) అత్యంత పవిత్రంగా భక్తి ప్రపత్తు లతో జరిపే ధనుర్మాస వ్రత పవిత్ర అధ్యయనోత్సవాలు ఈ రోజు నుండి అనగా 16 డిసెంబర్ నుంచి 14 జనవరి వరకు అత్యంత వైభవముగా జరుగుతాయని తిమ్మాపూర్ మండలం. మహాత్మా నగర్ లోని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి వెంకటాద్రి స్వామి తెలిపారు.ఈ నెల 16 తేది సోమవారం తెల్లవారు ఝామున నుండి మార్గలి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు.తులసి వనంలో జన్మించిన ఆండాళ్ (గోదాదేవి) తన పుట్టినిల్లు అయిన పాల సముద్రాన్ని మెట్టినిల్లు అయిన వైకుంఠాన్ని వదిలి నభూతో నభవిష్యతి అన్న పదానికి అర్థం వచ్చేలా తన అవతారాన్ని భూలోకం లోని ప్రజల కోసం ప్రజల కొరకు కోర్కెలు తీర్చే విధంగా భూలోకం లో ఆవతరించి నెల రోజుల పాటు స్వామివారిని ఆయన ఎత్తిన అవతారాలను వివిధ రకాలుగా కీర్తించి ప్రార్థించడం ధనుర్మాస వ్రతం యొక్క ప్రత్యేకత ఈ నెల రోజులు అత్యంత వైభవముగా భక్తి ప్రపత్తులతో వైష్ణవ క్షేత్రాలు (ఆలయాలు) తెల్లవారు ఝామున స్వామివారికి అమ్మవారు (గోదాదేవి/ఆండాళ్) ఆలపించిన పాశురాలను చదువుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ 30 రోజులలో స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం(పొంగలి) నివేదించడం భక్తులకు వితరణ చేయడం జరుగుతుంది అని అన్నా రు. జనవరి 8 న విశేష దీపాల అలంకరణ,జనవరి 10 న ముక్కోటి ఏకాదశి సందర్భముగా ఉత్తర ద్వారా దర్శనం, జనవరి 13 న గోధా రంగనాథుల తిరు కళ్యాణం నిర్వహించబడును అని అన్నారు, ఈ నెల రోజులు వేకువ జామున మహిళలు విశేష మంగళహారతులతో పురుషులు సాంప్రదాయ బద్ధంగా పాల్గొనాలని ధనుర్మాస వ్రతాన్ని భక్తి ప్రపత్తులతో జరుపు కోవాలని కోరారు.



## రాజ్యసభ సభ్యులుగా ఆర్ కృష్ణయ్య ఏకగ్రీవం

- భాజాపాకు కృతజ్ఞతలు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనా సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి బీసీ కుల సంఘాలు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి విద్యారంగంలో రాజకీయ రంగంలో ఎన్నో మార్పులు చేర్పుల కోసం పోరాటం చేసి స్కాలర్షిప్ కోసం హాస్టళ్ల కోసం బీసీలకు గురుకుల పాఠశాలలు కోసం అదేవిధంగా రాజకీయంగా బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కొరకై, విద్యార్థుల స్కాలర్షిప్ కొరకు ఎన్నో ఉద్యమాలు చేసినారు. 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటలు చేసి సెంట్రల్ లో కులఘణన చేపట్టి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పోరాడుతున్న ఆర్ కృష్ణయ్యకి భారతీయ జనతా పార్టీ తరపున ఏకగ్రీవంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీకి, తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీకి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు.

## ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందజేసిన విఆర్ఏ వారసులు

**సూర్య, రాయికల్**



నిజామాబాద్ మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాయికల్ పర్యటనలో భాగంగా రాయికల్ మండల విఆర్ఏ వారసులు ఎమ్మెల్సీ కవితని కలిసి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 61 సంవత్సరాల పైబడిన విఆర్ఏ వారసులు రాష్ట్రంలో మిగిలిపోయిన వారు 3,797 మందికి ఉద్యోగాలు కల్పించాలని,త్వరలో శాసన మండలిలో జరగబోయే మండలి సమావేశంలో చర్చించి ఉద్యోగాలు వచ్చేటట్లు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏ జేఏసీ మండల నాయకులు మహమ్మద్ నషీర్,పుట్ట నరేష్,ముక్కెర లక్ష్మి నరసయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్-జ్యోతి నగర్ లోగల ఎస్.ఆర్.ప్రైమ్ పాఠశాలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను నిర్వహించారు.ఇందులో వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 50 మంది బాల,బాలికలు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనపరిచి బెల్ట్ లను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె.సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై బెల్ట్ పరీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్ జోనల్ ప్రిన్సిపాల్ శశిధర్, ఎస్.ఆర్.ప్రైమ్ పాఠశాల ప్రిన్సిపాల్ కాసం.రాజురెడ్డి మాట్లాడుతూ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేటి సమాజంలో ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది ముఖ్యంగా బాలికలకు,మహిళలకు ఇది తప్పనిసరిగా అవసరమైనటువంటి యుద్ధ విద్య. తైక్వాండో రిజర్వేషన్ కలిగిన గేమ్ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు సహాయకరంగా ఉంటూ ఈ ఆటను నేర్పించాలని తెలిపారు.ఇందులో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.సతీష్ కుమార్ అలాగే కోచ్‌లు షోయబ్, లహరి,రమ్య,అంజలి,రమేష్,కరుణాకర్,తల్లిదండ్రులు పాల్గొన్నారని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలియచేశారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములో ఆదివారం రజక సంఘం ఆద్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత అని చెప్పారు. బడుగు బలహీన వర్గాల సమస్యల పై పోరాటం చేసింది అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రతి రోజు కనీసం 2.7 లక్షల టన్నుల

# బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలి

### -నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి... - అన్ని ఏరియాల జీఎం.లకు సీ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సీ%డ%ఎండీ నునవాత్.బలరామ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యత తగ్గినట్లయితే



వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్లు డీ.సత్యనారాయణ రావు, జీ.వెంకటేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ శ్రీ ఎస్.డి.ఎం. సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్‌ను అడ్డుకునే మాలలను బహిష్కరిస్తాం

### - మాదిగల ఐక్య వేదిక

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ రిజర్వేషన్ ను అడ్డుకుంటున్న మాలలను బహిష్కరిస్తామని మాదిగల ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఆదివారం హుజురాబాద్ మధువని గార్డెన్ లో మాదిగల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ లు మాట్లాడుతూ... మాదిగలు అన్ని రంగాల్లో అణిచివేతకు గురై దుర్భర జీవితాలను వెల్లదీస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో అత్యధిక శాతంలో ఉన్న మాదిగలు పూర్తిగా నష్టపోతున్నారని, రిజర్వేషన్ల ద్వారానే మాదిగలకు అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. కాంగ్రెస్



పార్టీ ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కెఆర్ నాగరాజు లను, రేంజర్ల రాజేష్ ను దళిత సమాజం నుండి బహిష్కరించేందుకు ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. అదే విధంగా మాలలు ఎస్సీ రిజర్వేషన్ పై వైఖరి మార్చుకోకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలను ఓట్లు అడగకూడదని, మాలలకు ఓట్లు వేయకూడదని తీర్మానం చేశారు. అంతే కాకుండా మాదిగ కులస్తులు ఏ పార్టీలో ఉన్న పార్టీలకతీతంగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ కృషి చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారెపల్లి శ్రీనివాస్, మాదిగ మహిళ విభాగం నాయకురాలు అకినపల్లి శిరీష, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, మొలుగూరి ప్రభాకర్, కొండ్ర నరేష్, మొలుగూరి పూర్ణచందర్, తునికి సమ్మయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, పర్లపెల్లి రమేష్, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, మోరే సతీష్, బొరగాల రాజయ్య, టేకుల శ్రావణ్, మిడిదొడ్డి రాజు, మోరే మధు, కొలుగూరి సూర్య కిరణ్, ఎర్ర రమేష్, ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సిఎం కప్-2024 జిల్లా స్థాయి క్రీడా పోటీలు నేడు అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైతాయి అని %ఙూ% లో శ్రీనివాస్ తెలియజేశారు.అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే పోటీలు కొక్కో కబడ్డీ వాలీబాల్ అట్లాటిక్స్ బేస్ బాల్ క్రీడాంశాలు నిర్వహించబడును , జూడో రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్లో నిర్వహించబడును. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల క్రీడాకారులు సుమారు 2000 మంది క్రీడోత్సవాలలో పాల్గొంటున్నారు. క్రీడోత్సవాలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయనైనది క్రీడల్లో పాల్గొను క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించనైనది వివిధ మండలాల నుండి వచ్చే క్రీడాకారులు సకాలంలో వచ్చి పాల్గొని క్రీడోత్సవాలను విజయవంతం చేయమని కోరడమైనది. ఇట్టి క్రీడోత్సవాల క్రీడా మైదానాలా ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా క్రీడా యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా జూడో ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, కోకో స్టేట్ రిఫరీ బోర్డ్ చైర్మన్ సూర్య ప్రకాష్, టీజీ పేట కార్యదర్శి అంతటి శంకరయ్య, పీడీలు పూదరి రమేష్ బొడ్డు సత్యనారాయణ హనుమంతు జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల బాధ్యులు, పిటి పిడిలు సందర్శించనారు.





## నిషేధిత గంజాయి పట్టివేత..వ్యక్తి అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిషేదిత గంజాయిని అమ్ముచుండగా నీరజ్ కుమార్ (19) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ వన్ టౌన్ సిఐ కోటేశ్వర్ తెలిపారు. గంజాయి త్రాగుటకు అలవాటు పడి ఇతను కూడా గంజాయి అమ్మి అధిక లాభం సంపాదించాలని నిర్ణయించుకొని ఇతని స్వగ్రామములో గంజాయి కొనుక్కొని కరీంనగర్ లో అమ్మాలని నిర్ణయించుకొని అదే క్రమములో 15 రోజుల క్రితం ఇతని స్వగ్రామములో రెండు కిలోల గంజాయిని కొని ట్రైన్ లో కరీంనగర్ తీసుకు వచ్చి అప్పటినుండి అందులో నుండి కొంత గంజాయిని ఇతను త్రాగటానికి వాడుకొని మిగిలిన, గంజాయిని ఎవరికైన అమ్మి అధిక లాభం సంపాదించాలనే ఉద్దేశ్యముతో గంజాయిని తీసుకొని ఇతని రూమ్ నుండి బయలుదేరి బొమ్మ వెంకన్న బిల్డింగ్ వైపు నుండి కాపు వాడ బైపాస్ వైపు పాలిథిన్ కవర్ లో తీసుకొని వెళుతుండగా అక్కడ గౌరిశెట్టి కాంప్లెక్స్ దగ్గరలో పోలీస్ వాహనాన్ని చూసి అక్కడ నుండి పారిపోదామని ప్రయత్నం చేయుచుండగా ఇతని గంజాయి తో ఉన్న పాలిథిన్ కవర్ యుక్తముగా పట్టుకొని అతని వద్ద నుండి 1కిలో 655 గ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకొని అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరచమని పోలీసులు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**సూర్య, రాయికల్**




రాయికల్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ భర్త ఎనగందుల లింగం గౌడ్‌కు శస్త్ర చికిత్స జరగగా, నిజామాబాద్ మాజీ ఎంపీ,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఈ సందర్భ ంగా లిం గం గౌడ్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్ద ని,తను అండగా ఉంటానని ఎమ్మెల్సీ కవిత భరోసా కల్పించారు.వీరి వెంట జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్,మాజీ ఎంపీపీ లౌద్య సంధ్యారాణి సురేందర్ నాయక్, స్థానిక కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, కన్నాక మహేందర్, సాయికుమార్, మహేష్ గౌడ్,శ్రీ రాముల సువర్ణ సత్యనారాయణ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాధ,పార్టీ మండల అధ్యక్షు డు బర్కం మల్లేష్ యాదవ్,పట్టణ అధ్య క్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావ్,వివిధ గ్రామాల నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులను సన్మానించిన గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ సెలెక్షన్ ఫలితాలు వెలువడడంతో కోనరావుపేట మండలానికి చెందిన ముగ్గురు యువ కులు ఉద్యోగాలు సాధించారు.సుద్దాల గ్రామానికి చెందిన యువకులు పల్లి వేణు,అలువాల అరవింద్ బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించగా,మరిమడ్లకు చెందిన చెన్నాల రాకేష్ సెంట్రల్ ఇండ్రస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ జనరల్ డ్యూటీ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా మరిమడ్ల గ్రామస్తులు ఉద్యోగం సాధించిన రాకేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ,కుమ్మరి దిలీప్ కుమార్, ఆకుల చిన్న చంద్రం, బొల్లాం శ్రీనివాస్, ఇడ్ల సత్తయ్య, తోట్ల బాబు, పుల్కా%శీ% మల్లేశం, మంద రెడ్డి, తిక్కల రాజు, జింక సుధాకర్, జింక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆరేపల్లి, సీతారాంపూర్ బస్తీలో ఉచిత వైద్య సేవలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరము నగరములోని ఆరెపల్లి సీతారాంపూర్ బస్తీలో గల శ్రీ రాజరాజేశ్వర కాలనీలో నిర్వహించారు. డాక్టర్ చక్రవర్తుల రమణాచారి , డాక్టర్ ఎల్ రవికాంత్ ,డాక్టర్ శేష శైలజ వైద్య బృందము పార్టీ వైద్య శిబిరంలో పాల్గొని బస్తీ లో అనారోగ్యంతో వున్న 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ థైరాయిడ్ పరీక్షలను కూడా నిర్వహించారు. ప్రధానంగా బస్తీ లోని ప్రముఖులు బొజ్జయ్య బస్తి స్థితిగతులు ఆరోగ్య సమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరండాక్టర్ రమణాచారి బస్తి వాసులకు ఆరోగ్య సూచనలు పరిశుభ్రతల గురించి బస్తీ వాసులకు వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామరపు ప్రసాద్, సమితి సభ్యులు విభాగ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్జి పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు నిర్వహిస్తున్న గ్రూపు 2 పరీక్ష మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు గాను 492 మంది హాజరు కాగా 440 మంది గైర్హాజరైనారు. ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయానికి చేరుకోకపోవడంతో పరీక్షకు అనుమతించలేదు.

# పల్లె ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు

### - పల్లె ధావఖనాల ఏర్పాటుకు శంకుస్థాపన - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పల్లె దావకానాలను ఏర్పాటు చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం బోర్నపల్లి ,ధర్మాజీపేట గ్రామాలలో 20 లక్షల చొప్పున నిధులతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానాల నిర్మాణాలకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు ముఖ్యం అన్నారు.సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని దానికి అనుగుణ గానే వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాల పట్ల వైద్యులు,ఆశా వర్కర్లు,తల్లి దండ్రులు అవగాహన కల్పించాల న్నారు.జగిత్యాల లో మెడికల్ కాలేజి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి రాష్ట్రం లోనే మొదటి అనుమతి జగిత్యాల కు వచ్చిందని, 14 కోట్ల తో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి



కావచ్చాయి అన్నారు.రోడ్డు ప్రమాద బాధితులకు చాలా ఉపయోగం పడుతుందన్నారు.బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం కృషి చేస్తానని,పల్లె దవాఖానా తో పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం అన్నారు.ప్రజల అవసరాల నిమిత్తం ప్రజల డబ్బు ప్రజలకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా 21 పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయని,రాయికల్ కు 6 పల్లె దవాఖానా లు మంజూరు చేశాం అన్నారు.వైద్యానికి,విద్య కు హబ్ గా జగిత్యాల మారింది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,చల్ గల్ కు 100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయటం జరిగిందన్నారు.ఎంపి నీ కోరగానే జగిత్యాల కు నవోదయ పాఠశాల మంజూరు చేశారు అని ఎమ్మెల్యే అన్నారు.జగిత్యాల రూరల్ మండలానికి కేజీబీవీ పాఠశాల మంజూరు కు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ డిఇ మిలీంద్,ఏ.ఈ ప్రసాధ్,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,గన్నె రాజీరెడ్డి,పడిగేల రవీందర్ రెడ్డి,పాదం లత రాజు,మాజీ ఎంపీటీసీ బీర్నావ్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ముకీద్,ప్రవీణ్ రావు,మల్లారెడ్డి, మదు,తూకారం,మాజీ సర్పంచ్ లు అనుపురం శ్రీనివాస్,సామల్ల వేణు,పాల కుర్తి రవి గౌడ్,గంగారం,మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు ఆకుల మల్లేశం,అభిరామ్,సంజీ వ్,తిరుపతి నాయక్, చిరంజీవి, డా.సతోష్, నాయకులు,అధికారులు,వైద్య సిబ్బంది, గ్రామ స్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు నిర్వహిస్తున్న గ్రూపు 2 పరీక్ష మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి రోజు ప్రశాంతంగా ముగి సింది. ఉదయం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు గాను 492 మంది హజరు కాగా 440 మంది గైర్హాజరైనారు. ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయానికి చేరుకోకపోవడంతో పరీక్షకు అనుమతించలేదు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మందికి గాను 489 మంది హజరు కాగా 443 మంది హజరు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఏడుగురు అంగవైకల్య అభ్యర్థులకు సహాయకులతో పరీక్ష వ్రాయించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మంథని సీఐ రాజు, రామగిరి ఎస్ఐ చంద్రకుమార్, పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## భవన నిర్మాణ కార్మికులకు దూరమవుతున్న సంక్షేమ ఫలాలు

### - అనర్హులకు లేబర్ కార్డులు మంజూరు - పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు

### -పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ... లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల పెళ్ళికానుక 30 వేలు,మెటర్నటీ 30వేలు, ప్రమాద బీమా 6 లక్షలు, శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు వస్తాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్ లు లేబర్ ఆఫీసర్లతో కుమ్మక్కై డిపార్ట్మెంట్ ఏజెంట్లమని చెప్పుకుంటూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మీరు ఏ పని చేసిన సరే డబ్బులు ఇస్తే మీకు లేబర్ కార్డు ఇస్తామని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం దినచర్యగా పెట్టుకున్నారు అని అన్నారు. అర్హులకు అందవలసిన సంక్షేమ పథకాలు అనర్హులకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో లేబర్ కార్డు అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వ్యవహారం నడుస్తుందన్నారు.లేబర్ కార్డు ఇప్పిస్తామని మీ ఇంటికి మీ గల్లీలో కానీ ఎవరైనా వస్తే అలాంటి వారిని తరిమి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఏజెంట్లమని చలామణి అవుతున్న వారిని అధికారులు పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్,సురేష్,శంకర్,రాములు,మల్లయ్య, విష్ణువర్ధన్, సమ్మయ్య,సారయ్య, సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

### - జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని ఫోరం జిల్లా అధ్యక్షుడు జవాజి శంకర్ అన్నారు. రాష్ట్ర సదస్సు కరపత్ర ఆవిష్కరణ ఆదివారం జిల్లా కేంద్రం లోని టౌన్ హాల్లో జరిగింది. ఈనెల 21న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టఫ్ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మ గౌరవ రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది. కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన కళాకారులకు 25 వేల పెన్షన్ కల్పించాలని సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు పెంచాలని మరియు ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు ఇవ్వాలని మరియు ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేయాలని ఐదు డిమాండ్లతో ఈ యొక్క రాష్ట్ర సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమములో జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్. ఉద్యమకళాకారులు జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్, ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్, కోశాధికారి కండ్లే అంజన్న, ఉపాధ్యక్షులు సంగేపు బాపు, సాంస్కృతిక కార్యదర్శి ఈదునూరి రమేష్, సైదల గంగజల, బొల్లి రాజు యాదవ్, సబ్బు జగన్, ఓరుగంటి రాకేష్, అరికెళ్ల చందు, అదినేని రజనీకాంత్, తదితర కళాకారులు పాల్గొన్నారు.

## విటిసి లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవా లను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశి క్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విటిసిలో నేర్పినట ువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబంధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రూప్-2పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం కమిషనరేట్ పరిధిలో ని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను ఆదివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల పట్టణం లోని ఆర్.బి.హెచ్.వి స్కూల్, ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల, వేంపల్లి, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో ఆయన పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు పై పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది, అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్, గ్రూప్-%××% ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, గోదావరిఖని వన్ టౌన్ అదనపు ఇన్స్పెక్టర్ రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ఐ సురేష్ తదితరులు ఉన్నారు.

## రెసిడెన్షియల్ , నాన్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఒకే డైట్, ఒకే మెనూ అమలు చేయాలి

### - స్టేట్ టీచర్స్ యూనియన్ డిమాండ్

**సూర్య జగిత్యాల అర్బన్**

రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నిర్వహించబడుతున్న అన్ని రకాల రెసిడెన్షియల్ , నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం డైట్ చార్జీలు , మెనూ ఒకేలా అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జగిత్యాల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. జగిత్యాల విద్యానగర్ లోని ఎస్టీయు భవన్లో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల%శీ%దర్ని రాష్ట్ర ప్రభుత్వం తారతవ ్యాలు లేకుండా తన బిడ్డల్లా ఒకేలా పరిగణించాలని, ప్రభుత్వం తన ఆధీనంలో విద్యార్థి ఎక్కడ చదివినా తన విద్యార్థిగానే భావించాలన్నారు. సాంఘిక సంక్షేమ , మైనారిటీ, మోడల్, కేజీబీవీ తదితర హాస్టల్లో ఒకలా , వీటికి భిన్నంగా నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో మరోలా వేరువేరుగా డైట్ చార్జీలు, మెనూ పాటించడం వల్ల విద్యార్థుల మధ్య అనేక అంతరాలు ఏర్పడి విద్యా ప్రమాణాల మీద ప్రభావం చూపుతున్నాయ న్నారు.ప్రభుత్వం కేవలం రెసిడెన్షియల్ పాఠశాలలనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూడా కృషి చేయాలన్నారు. పెరుగుత^న్న ధరలకు అనుగుణంగా , స్థానిక అనుకూల లభ్యతను దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలు , మెనూ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం ఉద యం అల్పాహారం, పాలు అందించాలని, అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహణకు ప్రత్యేక



విభాగాన్ని ఏర్పాటు చేసి, ఉపాధ్యాయుల ప్రమేయం లేని పర్యవేక్షణ విధానం ఉండాలని కోరారు. కులాలు, మతాల పేరుతో వేర్వేరు పాఠశాలల ఏర్పాటు విధానానికి స్వస్తి పలికి , ఒకే దేశం ఒకే విద్యా విధానం రావాలని, కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకల ప్రవీణ్, జిల్లా నాయకులు మురళి, తిరుపతి చారి, రాజేశం నంద్యా నాయక్ , వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండెల నరేష్, విద్యామని కృష్ణ , దశరథ్ రెడ్డి, రాజేష్, గంగాధర్ , తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.